# రాష్ట్రంలో మహిళల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత





**మంచిర్యాల /మార్చి 10, 2026: (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంక్షేమ, అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కలముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌర సంబంధాల అధికారి కృష్ణమూర్తి, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, లక్షెట్టిపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంకుల నిర్వహణతో పాటు ఇందిరా శక్తి క్యాంటీన్లు, పెరటి కోళ్ల పెంపకం, ఇతర అనేక వ్యాపారాలలో ప్రోత్సహిస్తూ మహిళలను ముందంజలో ఉంచే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాయితీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. కుటుంబానికి పెద్దగా మహిళను గుర్తిస్తూ కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వామ్యులను చేస్తూ చర్యలు తీసుకోవడం జరిగిందని, తద్వారా జిల్లాలో 3 శాతం విద్యార్థుల సంఖ్య పెరిగిందని, రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా ముందంజలో ఉందని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మహిళా సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలు పుట్టినప్పటి నుండి పెరిగే వరకు కుటుంబంలో మహిళల పాత్ర కీలకమైనదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించి విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఐ కె పి, మెప్మా ద్వారా అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని, ఆరోగ్య మహిళ పథకం ద్వారా మహిళలలో నెలకొన్న దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ దిశగా పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని, తాత్కాలిక ఉపశమనం కాకుండా పూర్తి స్థాయిలో వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 15 సంవత్సరాల వయసు కలిగిన బాలికలకు ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తుందని, భవిష్యత్తులో క్యాన్సర్ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన సేవలు



**ఆసిఫాబాద్ మార్చి 10 (వుదయం ప్రతినిధి)**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. మంగళ వారం కౌటాల మండల కేంద్రంలో వివిధ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కౌటాల మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేయగా అక్కడ డాక్టర్ లేక కేవలం సిబ్బంది మాత్రమే ఉన్నారు. డాక్టర్ పవన్ కళ్యాణ్ రిజైన్ చేయగా కేవలం సిబ్బంది మాత్రమే అందుబాటులో ఉన్నారు. కలెక్టర్ హాస్పిటల్ లోని రిజిస్టర్ లు పరిశీలించారు. పలువురు సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంతో పాటు రిజిస్టర్ లో హాజరు పట్టిక లో ఖాళీగా ఉండడంతో ఇదేం పద్ధతి అంటూ ప్రశ్నించారు. డాక్టర్ లేకపోవడంతో ఆయుష్ డాక్టర్ వారంలో మూడు రోజులు వస్తున్నట్లు చెప్పగా, ఆయుష్ అటెండర్ విధులకు రాకపోవడంతో గైర్హాజరు వేసింది. అక్కడే డేటా ఎంట్రీ గది మూసి ఉండడంతో దాన్ని తెరిచి చూడగా సిస్టమ్ ,ప్రింటర్ పై డస్ట్ పేరుకుపోయి ఉండడంతో ఇది చూస్తే మీ పని తీరు అర్థం అవుతోందని తమాషాలు చేయొద్దని ఘాటుగా మందలించారు. అనంతరం జిల్లా పరిషత్ సెకండరి హాస్టల్ లో తనిఖీ చేసి పదో తరగతి స్టూడెంట్స్ తో మాట్లాడారు. గైర్హాజరు అయిన స్టూడెంట్స్ ఎందుకు అయ్యారని ఆరా తీశారు. వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ముందుకు సాగాలని విద్యార్థులకు, టీచర్లకు సూచించారు. నాలుగు రోజుల్లో పరీక్షలు ఉన్నందున భయపడకుండా ప్రశాంతంగా చదువులపై దృష్టి పెట్టాలని సూచించారు. మధ్యాహ్న భోజనం పై, ప్రహరీ గోడ నిర్మాణం పై ఆరా తీశారు. పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం పరిశీలించారు. బీసీ హాస్టల్ (బాలురు) ను తనిఖీ చేసి స్టోర్ రూము, వంటగది, పిల్లల గదులు పరిశీలించారు. పిల్లలకు హైజీనిక్ భోజనం అందించాలని వార్డెన్ కి సూచించారు.

**ప్రాణహిత నదిని పరిశీలించిన కలెక్టర్**

కౌటాల మండల పర్యటనలో భాగంగా కలెక్టర్ కె. హరిత తుమిడి హెట్టి వద్ద ప్రాణహిత నదిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టే ప్రాంతాన్ని పరిశీలించారు. మహారాష్ట్ర, తెలంగాణ నదుల కలయికతో ప్రాణహితగా ఏర్పడుతున్న విషయాన్ని ఎంపీడీవో ప్రసాద్ వివరించారు. నీటి లభ్యత, వానాకాలం వరద పరిస్థితి గురించి ఆరా తీశారు. మండలాభివృద్ధి అధికారి ప్రసాద్, తహసిల్దార్ ప్రమోద్ కుమార్,అధికారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వంటేరు ప్రతాప్ రెడ్డి

**వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి మర్చి 10**

మండలపరిధిలోని రవీంద్ర నగర్ విశ్వనాధపల్లి గ్రామ ఉపసర్పంచ్ కోడెల కిరణ్ తండ్రి కోడెల నర్సయ్య మంగళవారం ఉదయం పొలం దగ్గరకు వెళ్తున్న క్రమంలో రాజీవ్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ వంటేరు ప్రతాప్ రెడ్డి మాజీ జెడ్పిటీసి అనంతుల అశ్విని ప్రశాంత్, మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, మాజీ ఎంపిపి ర్యాగాల్ల సుగుణ దుర్గయ్య తో కలిసి వెళ్లి ఉపసర్పంచ్ కిరణ్ ను పరామర్షించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుని కుటుంబానికి అనంతుల ప్రశాంత్ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో రవీంద్ర నగర్, విశ్వనాథ పల్లి గ్రామ సర్పంచ్ కవితరవి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కోడెల మల్లేశం నాయకులు బొద్దుల తిరుపతి, ఐలయ్య, రవీందర్ రావు , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వేగవంతంగా పంచాయతీ భవనాల నిర్మాణం




**కరీంనగర్, మార్చి 10 (వుదయం ప్రతినిధి):**

గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్ కార్యక్రమం ద్వారా మంజూరైన పలు ప్రభుత్వ భవనాల నిర్మాణ పనుల పురోగతిపై డిఆర్డిఓ, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ కార్యక్రమం ద్వారా మంజూరైన గ్రామపంచాయతీ, అంగన్వాడి, పాఠశాల, ఇతర భవనాల నిర్మాణంలో వేగం పెంచాలన్నారు. ఇంకా ప్రారంభం పనులపై ఎంపీడీవోలు, తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. స్థలం కొరత ఉన్న గ్రామాల్లో ఎంపీడీవోలు, తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో సందర్శించి అనువైన స్థలాన్ని వెంటనే గుర్తించాలని ఆదేశించారు. సర్పంచ్, కార్యదర్శి, ఏఈ, డిఈ, ఎంపీడీవోలు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భవన నిర్మాణాల వేగవంతానికి, అక్కడ ఎదురయ్యే సమస్యల పరిష్కరించాలని తగు చర్యలు తీసుకోవాలన్నారు. స్లాబ్, రూఫ్ లెవెల్ కు చేరుకున్న భవన నిర్మాణ పనులు వేగవంతం చేసి ప్రజాపాలన కార్యక్రమంలో ప్రారంభించేలా ఏర్పాటు చేయాలన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్డిఓ శ్రీధర్, ఎంపీడీవోలు, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.



# ఆర్డీవోను కలిసిన గిరిజన సంఘ నేతలు

**నాగిరెడ్డిపేట్ మార్చి 10 (వుదయం ప్రతినిధి):**

ఎల్లారెడ్డి డివిజన్‌కు నూతనంగా ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్‌ను నాగిరెడ్డిపేట్ మండలానికి చెందిన గిరిజన సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు దేవసోత్ రమేష్ నాయక్, గిరిజన శక్తి ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు మోహన్ నాయక్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇంతకు ముందు ఎల్లారెడ్డి ఆర్డీవోగా పనిచేసిన పార్థసింహారెడ్డి రంగారెడ్డి జిల్లా చేవెల్లకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ప్రభాకర్ బాధ్యతలు స్వీకరించారు. ఆర్డీవో ప్రభాకర్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి డివిజన్ ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని, ప్రజల శ్రేయస్సే లక్ష్యమని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ రామావత్ వాసురం, మాజీ సర్పంచ్ కొర్ర వాసురం నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కొర్ర వర్జా నాయక్ పాల్గొన్నారు.



# జనాభా గణనపై అధికారులకు మూడు రోజుల శిక్షణ



**హనుమకొండ, మార్చి 10 (వుదయం ప్రతినిధి):**

దేశవ్యాప్తంగా నిర్వహించబడనున్న జనాభా గణన-2027 కార్యక్రమంలో భాగంగా జిల్లా, డివిజన్, మండల స్థాయి జనాభా గణన అధికారులతో పాటు వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన జనాభా గణన అధికారి చాహత్ బాజ్ పాయి మంగళవారం రోజున ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి జనాభా గణన కావడం విశేషమని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో జనాభా గణనను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలు, బాధ్యతలపై అధికారులకు ఈ శిక్షణలో సమగ్ర అవగాహన కల్పించనున్నారు.ఈ సందర్భంగా జనాభా గణన యొక్క ముఖ్య ఉద్దేశాలు, లక్ష్యాలను వివరించారు. జనాభా గణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు కీలకమైన ప్రామాణిక సమాచారాన్ని అందించే ముఖ్యమైన ప్రక్రియ అని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రణాళికలు రూపొందించడానికి జనాభా గణన ద్వారా లభించే గణాంకాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ దశ మే 11న ప్రారంభమై జూన్ 9, 2026 వరకు కొనసాగుతుంది. రెండవ దశలో జనాభా గణన (పాపులేషన్ ఎన్యుమరేషన్) ప్రక్రియ ఫిబ్రవరి 2027లో నిర్వహించబడుతుంది. మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారు. జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.అదేవిధంగా ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి బి.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖల అధికారుల బాధ్యతలను వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని జనాభా గణన విభాగం హైదరాబాద్‌కు చెందిన సంయుక్త సంచాలకులు డి.సుబ్బరాజు, గణాంక అధికారి ఎస్. సతీష్ మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా రెవెన్యూ అధికారి, డీఎఫ్ఓ, ఆర్డీఓలు, వరంగల్ మహానగర పాలక సంస్థ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటున్నారు.

# బ్యాంకు రుణాలను తప్పనిసరిగా చెల్లించాలని



**నిజాంసాగర్ మార్చి 10(వుదయం ప్రతినిధి):**

నిజాంసాగర్ మండలం మాగి గ్రామంలో స్వయం సహాయ సంఘాల ద్వారా బ్యాంకు అనుసంధాన రుణాలు తీసుకుని తిరిగి చెల్లించని సభ్యులకు మంగళవారం అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బకాయిలు ఉన్న సంఘ స భ్యుల ఇళ్లకు వెళ్లి తీసుకున్న రుణాలను తప్పనిసరిగా చెల్లించాలని సూచించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సహాయ ప్రాజెక్టు సంచాలకురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల రుణాలు మాఫీ కాబోవని, అవి తప్పనిసరిగా చెల్లించాల్సిందేనని తెలిపారు. బకాయిలను చెల్లించి ఖాతాలను క్రమబద్ధం చేసుకుంటే ప్రభుత్వం అందించే వడ్డీ రాయితీ ప్రయోజనం పొందవచ్చని చెప్పారు. అలాగే ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అందించే ఇతర పథకాల కింద కూడా రుణాలు పొందే అవకాశం ఉంటుందని వివరించారు. అందువల్ల ఈ నెల 15వ తేదీ లోపు అన్ని బకాయిలను తీర్చుకుని కొత్త రుణాలను పొందాలని సూచించారు.గ్రామ సర్పంచ్ గుర్రపు సుమిత్ర శ్రీనివాస్ మాట్లాడుతూ బకాయిలను చెల్లించడం ద్వారా ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి అవసరమైన రుణాలు తీసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. అలాగే చిన్నచిన్న వ్యాపారాల అభివృద్ధికి అవసరమైన రుణాలను పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని సభ్యులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బ్యాంకు అనుసంధాన విభాగ జిల్లా ప్రాజెక్టు నిర్వాహకుడు రాజయ్య, సహాయ ప్రాజెక్టు నిర్వాహకురాలు ప్రసన్న రాణి, సమూహ సమన్వయకర్తలు సాయిలు, చీను, గ్రామపంచాయతీ కార్యదర్శి భారతి, కారోబార్ కృష్ణ, గ్రామ సంస్థ మాజీ అధ్యక్షురాలు సావిత్రి, లక్ష్మణ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో లాప్రోస్కోపిక్ సర్జరీలు



**పెద్దపల్లి మార్చి 10 (వుదయం ప్రతినిధి)**

బొంపల్లి కి చెందిన 30 సంవత్సరాల ఒక మహిళ తీవ్రమైన కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగింది. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ ఉంది అని కనుక్కోవడం జరిగింది మరియు అదే విధం గా మంచిర్యాల కి చెందిన 40 సంవత్సరాల ఒక వ్యక్తి కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ నెల క్రితం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ మరియు ఇన్ఫెక్షన్ ఉంది అని కనుక్కోవడం జరిగింది. ఇన్ఫెక్షన్ తగ్గడం కోసం 3 వారాలు మందులు ఇవ్వడం జరిగింది. ఇన్ఫెక్షన్ తగ్గిన తరువాత ఈ రోజు ఇద్దరు పేషెంట్ లకు అధునాతన పద్ధతిలో లాప్రోస్కోపిక్ కోలిసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.అదేవిధంగా పెద్దపల్లి కి చెందిన 33 సంవత్సరాల ఒక మహిళ తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గర్భాశయం రెండు భాగాలుగా ఉండడం గమనించారు. ఒక భాగం లో మరియు అటు వైపు గర్భాశయ నాళం(fallopian tube) లో ఎన్డోమెట్రియోసిస్ అనే వ్యాధి ఉందని గుర్తించి చెడిపోయిన భాగాన్ని తొలగించడం జరిగింది. ఇట్టి సర్జరీల లో పాల్గొన్న వైద్యుల బృందం లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ స్వాతి, డాక్టర్ రామమం, డాక్టర్ భవాని. ఈ మూడు సర్జరీలు చేసిన వైద్య బృందాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ గారిని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భం గా ప్రజలందికి సూపరింటెండెంట్ గారు చేయు విజ్ఞప్తి ఏమనగా వారికి సంబందించిన పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న సమయం లో సానిటేషన్ గురించి గాని, వాష్ రూమ్ శుభ్రత గురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా గాని మరియు ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్ ని, RMOని, నేరుగా సూపరింటెండెంట్ గారిని సంప్రదించగలరు లేని యెడల ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వవచ్చు, సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అని సూపరింటెండెంట్ గారు తెలియచేయడమైనది ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు అని తెలియచేసారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో బాలమేళా

**వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి మర్చి 10**

మండల పరిధిలోని దుద్దెడ అంగన్వాడి కేంద్రాల్లో మంగళవారం రోజు బాలమేళా కార్యక్రమాన్ని రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిన్న పిల్లలకు నిర్బంధ విద్య బోధించకుండా, వారికి ఆటపాటలతో కూడిన విద్యా బోధనచేస్తూ, అంతర్గతంగా వారిలో ఉన్న సృజనాత్మకతను గమనిస్తూ, పిల్లల శరీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడే ప్రయత్నంచేస్తూ విద్యపట్ల వారికీ మక్కువ కల్పించే మంచి వాతావరణం కల్పించడమే ముఖ్య ఉద్దేశంగా అంగన్వాడి కేంద్రాల్లో ఎలా చేస్తున్నామనేది పిల్లల తల్లులకు అర్థమయ్యేలా చేయడమే ముఖ్య ఉద్దేశంతో ఈ సమావేశాన్ని నిర్వహించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇందిర, తల్లులు కమిటీ సభ్యులు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.








## మాదకద్రవ్యాల నిర్మూలన పై
# అవగాహన

**ధర్మసాగర్ మార్చి 10 (వుదయం ప్రతినిధి )**

ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన– ప్రగతి ప్రణాలికలో భాగంగ తెలంగాణ మత్తు పదార్థాల నివారణ సంస్థ (టి ఎస్ ఎన్ ఏ బి)అద్వర్యంలో ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ కె .శ్రీధర్ రావు, మరియు టి ఎస్ ఎన్ ఏ బి సబ్ –ఇన్స్పెక్టర్. సందీప్ ధర్మసాగర్ గ్రామంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో గ్రామ ప్రజలకు, విద్యార్థులకు మత్తు పదార్థల వినియోగంవల్ల వచ్చు దుష్పరిణామాలు, నష్టాలుపై అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ సబ్ –ఇన్స్పెక్టర్స్ నర్సింహా రావు, దిలీప్, రవీంద్ర చారి, పోలీసు సిబ్బంది, మరియు గ్రామ సర్పంచ్ మాచెర్ల. జ్యోతి, ధర్మసాగర్ పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ అరుణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వార్డు మెంబర్లు, మరియు ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్, సెయింట్ మత్యుస్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు క్రీడా సామాగ్రిని ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ మరియు టీఎస్ ఎన్ఏబి సబ్ –ఇన్స్పెక్టర్ సందీప్ అందచేశారు.

## సూరారం గ్రామాన్ని ఆదర్శగ్రామంగా
# తీర్చిదిద్దేందుకు కృషి



### సర్పంచ్ మేకల శంకరమ్మ

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 10 (వుదయం జిల్లా ప్రతినిధి ):**

గ్రామ ప్రజల నాయకుల గ్రామపంచాయతీ వార్డు సభ్యుల సహకారంతో సూరారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ అన్నారు మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మంగళవారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ శంకరమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యచరణలో భాగంగా ఐదవ రోజు సందర్భంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో గ్రామంలోని మోరీలను శుభ్రం చేస్తూ పరిసరాలను శుభ్రపరుస్తూ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామపంచాయతీ వార్డు సభ్యులతోపాటు గ్రామ నాయకుల ప్రజల సహకారంతో సూరారం గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తానని సర్పంచ్ మేకల శంకరమ్మ తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణ
# మనందరి ధ్యేయం




**చెన్నారావుపేట ,మార్చి 10 (వుదయం జిల్లా ప్రతినిధి ):**వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈగల్ ఫోర్స్ తెలంగాణ పిల్లల భద్రత డ్రగ్స్ కు అడ్డుకట్ట లో భాగంగా నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం రామానంద్ శ్రీలక్ష్మి అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ డ్రగ్స్ మత్తు పానీయాలకు బానిసలై తల్లిదండ్రులకు కడుపుకోత విధిస్తున్నారని దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని భావిభారత పౌరులుగా రూపుదిద్దాలని యువతరానికి సూచనలు చేశారుడ్రగ్స్ అనే మత్తు పదార్థాలు సమాజానికి చాలా ప్రమాదకరమైనవి. ఇవి ముఖ్యంగా యువతపై తీవ్రమైన ప్రభావం చూపిస్తాయి. డ్రగ్స్ వాడటం వల్ల ఆరోగ్యం నాశనం కావడంతో పాటు కుటుంబాలు కూడా సమస్యల్లో పడతాయి. అందుకే డ్రగ్స్ రహిత తెలంగాణ అనే లక్ష్యంతో ప్రభుత్వం మరియు సమాజం కలిసి పనిచేయాలిడ్రగ్స్ వాడకం వల్ల శరీరానికి మరియు మనసుకు తీవ్రమైన నష్టం జరుగుతుంది విద్యార్థులు చదువుపై దృష్టి కోల్పోతారు. కొంతమంది యువకులు చెడు స్నేహితుల ప్రభావంతో డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారు. ఇది వారి భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు యువకులు , పోలీసులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

# జననేత నాగూర్లకి జన్మదిన వేడుకలు




**పరకాల మార్చి 10 (వుదయం ప్రతినిది ):**

పరకాల మండల ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గండె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ ఫర్టిలైజర్ పస్టిసైడ్స్ సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, తెలంగాణ రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు జన్మదిన పురస్కరించుకొని పరకాల పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానము నందు ప్రత్యేక పూజ మరియు అర్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు అనంతరం పరకాల ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాడికారి శివాజీ రావు నవత బ్రదర్స్ షాప్ ఆవరణలో నాగూర్ల యువసేన మరియు ఆరే సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకి బ్రెడ్డు, పండ్లు, జ్యూస్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ కుంకుమేశ్వర దేవస్థానం చైర్మన్ మాట్లాడుతూ.

మా పరకాల ముద్దుబిడ్డ ప్రజా నాయకుడు రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అన్నా అంటే ఆపదలో ఉన్నవారికి అండగా ఉండే నాయకుడు మన నాగుర్ల అని అలాంటి మంచి మనసున్న మహారాజు ఆయురారోగ్యాలతో ఆ దేవుని ఆశీస్సులతో మరెన్నో ఉన్నత స్థాయి పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పరకాల ఫర్టిలైజర్ యజమానులు వ్యాపారులు నాగూర్ల అభిమానులు పలువురు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి వార్డు సభ్యుల పాత్ర కీలకం






### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 10 (వుదయం జిల్లా ప్రతినిధి ):**

గ్రామం అభివృద్ధి చెందాలంటే వార్డు సభ్యుల పాత్ర కీలకమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అన్నారు మంగళవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు రెండవ దఫ 9 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులు చేయవలసిన వివిధ రకాల అభివృద్ధిలో భాగంగా పలు విభాగాలలో వార్డు సభ్యులకు మహాదేవపూర్ ఎంపీడీవో రవీంద్రనాథ్ శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబానో అక్బర్ ఖాన్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని అన్నారు సభ్యులు తమ వార్డులలో ప్రత్యేక దృష్టి సారించి ప్రజల సమస్యలను గుర్తించి గ్రామ సర్పంచ్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకువెళ్తే సమస్యలు పరిష్కారం అవుతాయని తమ విధుల పట్ల అవగాహన కల్పించడానికి వార్డు సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు నూతన వార్డు సభ్యులకు గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో టి వో టి కుమారస్వామి, గ్రామ పంచాయతీల నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు తుంగల శ్రీజ, అస్రార్ ఖురేషి, పడాల రాజమౌళి, గడ్డం స్వామి, హరీష్, చంద్రశేఖర్, మొహమ్మద్, నయుముద్దీన్, తో పాటు పలు గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు
# వ్యాధి సోకకుండా టీకాలు

### గ్రామ సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి మార్చి 10 (వుదయం జిల్లా ప్రతినిధి ):**

పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేస్తే పశువులు ఎలాంటి అనారోగ్య సమస్యల బారిన పడవని కుదురుపల్లి గ్రామ సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి అన్నారు మంగళవారం పశు వైద్య శాఖ సిబ్బంది మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామంలో చిన్న సన్న కారు రైతుల, రైతు కూలీలకు సంబంధించిన పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా నివారణ కోసం టీకాలు వేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ పశువులకు ముందస్తుగా టీకాలు వేయించుకోవడం వల్ల గాలికుంటు వ్యాధి రాకుండా అరికట్టవచ్చు రైతులకు తెలుపుతూ గ్రామంలోని రైతుల పశువులన్నిటికీ గాలికుంటు నివారణ టీకాలను పశువులకు తప్పనిసరిగా వేయించాలని రైతులకు తెలిపారు,

ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కస్తూరి నాగభూషణం, నీర్ల లావణ్య, తోపాటు రైతులు ప్రజలు పాల్గొన్నారు.



## విశారదన్ మహారాజ్ ని
# వెంటనే విడుదల చేయాలి

### డి.ఎస్.పి పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరు రవీందర్

**భూపాలపల్లి ,మార్చి 10 (వుదయం జిల్లా ప్రతినిధి ):**

డాక్టర్ విశారదన్ మహారాజ్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ ఖమ్మం జిల్లా వెలుగుమాట్ల గ్రామం బాధితులకు అండగా శాంతియుతంగా ధర్నా చేస్తున్న సమయములోడా. విశారదన్ మహారాజ్ అరెస్ట్ చేసి ఇప్పటి వరకు వారిని ఎక్కడికి తరలించారో! అసలు ఎక్కడ ఉంచారో కూడా ప్రభుత్వం సమాచారం ఇవ్వడం లేదు. ఇది అరెస్ట్ కాదు కిడ్నాప్ అని భావిస్తూ డా. విశారదన్ మహరాజ్ ని వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమలను చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్నీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి హెచ్చరిస్తున్నా0..

కొత్తూరు రవీందర్ బీసీ,ఎస్సీ,ఎస్టీ–జేఏసీ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ క్యాతం మహేందర్ ,చిట్యాల శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు,మంద రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కోగిల జితేందర్ జిల్లా ఉపాధ్యక్షులు కాటారం మండల అధ్యక్షులు కోరాళ్ల శ్యామ్,మండల నాయకులుచిర్ర శ్రీకాంత్,భూపాలపల్లి టౌన్ నాయకులు కొయ్యడ రమేష్, బోయినీ ప్రసాద్, బండారి కుమార్ ,ఇంజపెల్లి విక్రమ్,మందపల్లి హరీష్ , నేరెళ్ల సురేష్, నరివేద్ది వెంకటనారాయణ ,చిలుక సమ్మయ్య,బోయిని ప్రసాద్

రవీందర్ లు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే ఆశయాలు
# నేటి సమాజానికి ఆదర్శం



### సర్పంచ్ గారే సంహేంద్ర బిక్షపతి..

**రాయపర్తి వుదయం ప్రతినిధి:**

మహిళా విద్యకు అంకితమైన సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధికి నిరంతరం పోరాడిన మహానీయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని గ్రామ ప్రథమ పౌరురాలు గారే సహేంద్ర బిక్షపతి అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి పురస్కరించుకొని చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి గ్రామ సర్పంచ్ గారే సంహేంద్ర బిక్షపతి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆమె చేపట్టిన విద్య ఉద్యమమే నేటి సమానత్వ సమాజానికి పునాది అని తెలిపారు. మహిళల విద్య స్వతంత్రం సమాన హక్కుల కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు తన జీవితంలో ఆచరించాలని ముఖ్యంగా యువత విద్యను ఆయుధంగా చేసుకొని సమాజ పురోగతిని కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మచ్చ రమేష్ , పంచాయతీ కార్యదర్శి పల్లె వినోద్, దళిత రత్న అయిత మల్లేష్, వార్డ్ మెంబర్లు గారే కళ్యాణి విష్ణు, దొంత మల్ల భీమేష్, మాజీ సర్పంచ్ ఎండి ఉస్మాన్, దళితరత్న పోలేపాక బిక్షపతి, బిల్ కలెక్టర్ కారుబోతుల రామచంద్రయ్య, కొండేటి రాజు, పిల్లి రాజు, భద్రయ్య,

రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ను కలిసిన నాగుర్ల వెంకటేశ్వర్లు.



**పరకాల మార్చి 10 (వుదయం ప్రతినిధి ):**

తన పుట్టినరోజు సందర్భంగా... మాజీ ముఖ్యమంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావుని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందించి కెసిఆర్ ఆశీర్వాదం తీసుకున్న, రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లుకి కేసీఆర్ శాలువాతో ఘనంగా సన్మానించి... పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో రానున్న రోజుల్లో సముచిత స్థానం కల్పిస్తానని అన్నారు.

# సమాజసేవకుడైన భీమనాదుని కి సన్మానం



**జయశంకర్ భూపాలపల్లి మార్చి 10 (వుదయం జిల్లా ప్రతినిధి ):**

నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న సామాజిక కార్యకర్త అయినా భీమనాదుని సత్యనారాయణ సేవలను గుర్తించి సేవారత్న నేషనల్ అవార్డుకి ఎంపిక కావడంతో మంగళవారం స్వయంకృషి ఫౌండేషన్ సంఘం నాయకులు వారి ఇంటికి వెళ్లి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్వయంకృషి ఫౌండేషన్, భూపాలపల్లి అధ్యక్షుడు పాసికంటి శ్రీనివాస్, కోశాధికారి పల్నాటి రవీందర్, ఉపాధ్యక్షుడు పెద్ది పృథ్వీ, ఉప కోశాధికారి గూడూరి నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ పదార్థాలపై అవగాహన సదస్సు లో
# ఈగల్ సెల్ ఏసీపి బుచ్చయ్య



**రాయపర్తి మార్చి 10 (వుదయం జిల్లా ప్రతినిధి )::**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ రూపకల్పన లో భాగంగా ఈగల్ రాయపర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై విద్యార్థులతో బ్యానర్ ఫ్లెక్సీ ప్లే కార్డ్ డ్రగ్స్ నిర్మూలన నినాదాలు చేస్తూ ర్యాలీతో బస్టాండ్ ఆవరణలో మానవహారం నిర్వహించి అనంతరం ర్యాలీతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో స్థానిక ఎస్సై ముత్యం రాజేందర్ అధ్యక్షతన నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈగల్ అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ బి బుచ్చయ్య హాజరై అనంతరం ఏసిపి బుచ్చయ్య మాట్లాడుతూ మత్తు పానీయాలు లను సేవించి అనారోగ్యం పాలు కావద్దని, వీటికి దూరంగా ఉంటూ మీ కుటుంబాలను కాపాడుకోవాలని ముఖ్యంగా విద్యార్థులు యువకులు అలవాటు పడి వారి ఉన్నతమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పంతో అవగాహన సదస్సులను మంగళవారం రాయపర్తి , మైలారం, కొండూరు కొత్తూరు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో నార్కోటిక్ లీగల్ అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ బుచ్చయ్య అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు అధికారులు యువకులు తో ప్రతిజ్ఞ చేయించి వారికి వాలీబాల్ క్రికెట్ కిట్ ఆటవస్తులను అధికారుల చేతుల మీదుగా ఏసిపి పంపిణీ చేశారు. టోల్ ఫ్రీ నెంబర్ 1908 తెలియపరచినట్లయితే మీ సమాచారం గోప్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ముల్కనూరి శ్రీనివాస్ మండల ఎంపీడీవో జి కిషన్, సర్పంచులు గారే సంహేంద్ర బిక్షపతి, చిర్ర వేణు, రాయిని యాకన్న, కందికట్ల స్వప్న సంతోష్, పాఠశాల ప్రిన్సిపాల్ బుర్ర కవిత, మెడకల్ ఆఫీసర్ అరుణ్, ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి, పద్మలత, ఉమాదేవి, ఉపాధ్యాయులు, ఉప సర్పంచ్ మచ్చ రమేష్ , విద్యార్థిని విద్యార్థులు యువకులు

తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు
# ఇన్ఫోసిస్ ఫౌండేషన్ కంప్యూటర్ల బహుకరణ




**రాయపర్తి ,మార్చి 10 (వుదయం జిల్లా ప్రతినిధి ):**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆధునిక సాంకేతికతను చేరువ చేయడమే లక్ష్యంగా, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ తన సామాజిక బాధ్యతలో భాగంగా సిఎస్ఆర్ వరంగల్ జిల్లా, రాయపర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లను బహుకరించింది

. మంగళవారం మండలం లోని కోలన్‌పల్లి జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్ఫోసిస్ ప్రాజెక్ట్ మేనేజర్ రాపాక స్వాతి , సి.ఎస్.ఆర్ కోఆర్డినేటర్ రాపాక నాగరాజు హాజరై, విద్యార్థులకు కంప్యూటర్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, ప్రపంచంతో పోటీపడేలా ఎదగాలన్నదే మా ఆకాంక్ష. డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించడం ద్వారా గ్రామీణ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాం," అని పేర్కొన్నారు. సాంకేతిక విద్య అందుబాటులో ఉండటం వల్ల విద్యార్థులలో సృజనాత్మకత, నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ టి.ఎం. కృష్ణమాచారీ , గందె ప్రభాకరం , రెంటాల గోవర్ధన్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఈగల్ ఫోర్స్ పోస్టర్ ఆవిష్కరణ

- విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ
- మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి అంటూ నినాదాలు




**నర్సంపేట ,మార్చి 10 (వుదయం జిల్లా ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రణాళిక లో భాగంగా డ్రగ్స్ రహిత సమాజ నిర్మూలన కోసం నర్సంపేట పట్టణంలోని డఫోడీల్స్ స్కూల్ లో డ్రగ్స్ రహిత సమాజంపై అవగాహన కార్యక్రమంను పోలీస్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, ఏ సి పి సయ్యద్, సీఐ శ్రీనివాస్, ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, ఎంపీడీవో శ్రీనివాస రావు, ఎంఈఓ సారయ్య, డఫోడిల్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు తగు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ (మాదకద్రవ్యాలు) మత్తుకు బానిస కావడం మనిషి జీవితాన్ని నెమ్మదిగా కానీ తీవ్రంగా నాశనం చేసే ప్రమాదకరమైన అలవాటు ఉంటుందని అన్నారు. చైర్మన్ శ్రీ లక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ దురల వాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యంపై ప్రభావం పడకుండా తల్లిదండ్రుల ముందు ధైర్యంగా ఏ పని అయితే చేయగలు గుతామో ఆ పని మంచిదని ధైర్యంగా చేయలేనిది చెడు అని, కుటుంబానికి వ్యవస్థకు మంచి గౌరవాన్ని తెచ్చే విధంగా నడచుకోవాలని సూచించారు. వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం వల్ల శరీరం మరియు మెదడు మీద తీవ్రమైన దుష్ప్రభావాలు వస్తాయి. మొదట్లో మత్తు, ఆనందం లాంటి భావన కలిగించినా కొంతకాలానికి శరీరం వాటికి బానిసైపోతుంది సమాజంలో ప్రతి ఒక్కరం సమాజ బాగు కోసం కలసిక ట్టుగా నడవాలని సూచించారు. సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ సాలెగూడులో చిక్కుకున్న జీవి ఎలాగైతే గిలగిల కొట్టుకుం టుందో మత్తుకు అలవాటు పడ్డ వ్యక్తులు ఇనుప సంఖ్యల మధ్య బంధీలై జీవితాన్ని నాశనం చేసుకుంటారు అన్నారు. తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా జీవనాన్ని కొనసాగించాలన్నారు. ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి మాట్లాడుతూ జబ్బు వచ్చినంక మందులు వాడడం కంటే జబ్బు రాకుండా చూసుకోవడం మంచిదని డ్రగ్స్ కి అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొని బాధపడడం కంటే అలవాటుకు దూరంగా ఉంటే బాగుంటుందన్నారు. గుండె, కాలేయం, ఊపిరితిత్తులు వంటి అవయవాలు దెబ్బతింటాయి జ్ఞాపక శక్తి తగ్గుతుంది మానసిక సమస్యలు పెరుగుతాయి కొన్నిసార్లు ప్రాణాపాయం కూడా కలుగుతుందన్నారు. ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్రమాలు సమాజ శ్రేయస్సు కోసం మనం చేసే అయ్యప్ప హనుమాన్ దీక్ష ల లాగా 99 రోజులు ప్రభుత్వ వ్యవస్థలోని ఉద్యోగులందరూ కార్యక్రమాలు చేపట్టడం వల్ల నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్య లు తెలుసుకొని వారికి దగ్గర రావడం ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ రహిత సమాజం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే ఎన్నో కార్య క్రమాలు సమాజ శ్రేయస్సోకసమని నేటి భావితరం పిల్లలు రేపటి దేశ పౌరులని సమాజం బాగుంటేనే దేశం బాగుంటుందని దురాలవాట్లకు దూరంగా ఉండి మంచి అలవా ట్లకు మంచి నడవడికను నేర్చుకోవాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో గొప్పగా జీవనాన్ని కొనసా గించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ మాట్లాడుతూ డ్రగ్స్ కు అలవాటు పడితే కుటుంబ జీవితంపై ప్రభావం, డ్రగ్స్‌కు బానిసైన వ్యక్తి తన కుటుంబాన్ని, బాధ్య తలను మరిచిపోతాడు. కుటుంబంలో గొడవలు పెరుగుతా యితల్లిదండ్రులు, భార్యాభర్తలు, పిల్లలు మానసికంగా బాధ పడతారుకుటుంబ గౌరవం దెబ్బతింటుందిఆర్థిక నష్టం, డ్రగ్స్ కొనడానికి చాలా డబ్బు ఖర్చవుతుంది. ఉద్యోగం లేదా చదువు పాడవుతుంది. అప్పులు పెరుగుతాయని చివరికి పేదరికంలో పడే పరిస్థితి వస్తుందన్నారు. ఎంఈఓ సారయ్య మాట్లాడుతూ డ్రగ్స్ వాడడం సమాజంపై ప్రభావం డ్రగ్స్‌కు బానిసైన వ్యక్తి చాలా సార్లు తప్పు మార్గాల్లోకి వెళ్లే అవకాశం ఉంటుందని, దొంగతనం, నేరాలు పెరుగుతాయి, సమాజంలో భయం మరియు అసురక్షిత భావన పెరుగు తుందని యువతకు హెచ్చరిక చేశారు. డఫోడీల్స్ విద్యాసం స్థల అధినేత చింతల నరేందర్ మాట్లాడుతూ యువత జీవితంలో ఒక చిన్న తప్పు నిర్ణయం పెద్ద నష్టానికి దారితీ స్తుందనిమిత్రుల ఒత్తిడి లేదా సరదా కోసం డ్రగ్స్ ప్రయత్నిం చడం ప్రమాదకరమని, డ్రగ్స్ మత్తు తాత్కాలిక ఆనందం మాత్రమే ఇస్తుంది కానీ శాశ్వతంగా జీవితం, ఆరోగ్యం, కుటుంబం, భవిష్యత్తును నాశనం చేస్తుందని జీవితం అమూల్యం. డ్రగ్స్‌కు దూరంగా ఉండండి. ఆరోగ్యకరమైన జీవనశైలిని ఎంచుకోండని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎస్సై లు రవికుమార్, అరుణ్, కౌన్సిలర్లు బీరం భరత రెడ్డి, బత్తిని రాజేందర్, మాదాసి రవి, రోజా రాణి, అయుబ్ ఖాన్, బాణాల ప్రసన్న, వేల్పుల శ్రీలత, హనుమకొండ శ్రీధర్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమాజ సేవకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన హనుమాన్ అర్ధమండల దీక్షలు

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 10 (వుదయం జిల్లా ప్రతినిధి):** మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలోని విరాంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం అర్చకులు మాడుగుల బాపు శర్మ పవన్ శర్మ ఆధ్వర్యంలో 500మంది (21రోజు )అర్ధమండల దీక్షలను స్వాములు మాలధారణతో దీక్షను స్వీకరించారు మాల వేసుకున్న స్వాములకు అర్చకులు మాడుగుల బాపు శర్మ పవన్ శర్మ దీక్ష మాల ధారణ నియమాలను తెలిపారు. జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్షా పరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



గ్రామ సర్పంచ్ ఇస్లావత్ సంతోష్

**రాయపర్తి మార్చి 10 (వుదయం జిల్లా ప్రతినిధి):** పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తే పశువులు ఎలాంటి అనారోగ్య సమస్యల బారిన పడవని తెట్టకుంట తండా గ్రామ సర్పంచ్ ఇస్లావత్ సంతోష్ అన్నారు.మంగళవారం పశు వైద్య జిల్లా అధికారి డాక్టర్ బాలకృష్ణ అకస్మికంగా సందర్శించారు.గ్రామంలో చిన్న సన్న కారు రైతుల, రైతు కూలీలకు సంబంధించిన పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా నివారణ కోసం టీకాలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ పశువులకు ముందస్తుగా టీకాలు వేయించుకోవడం వల్ల గాలికుంటు వ్యాధి రాకుండా అరికట్టవచ్చు రైతులకు తెలుపుతూ గ్రామంలోని రైతుల పశువులన్నిటికీ గాలికుంటు నివారణ టీకాలను పశువులకు తప్పనిసరిగా వేయించాలని రైతులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శృతి వైద్య సిబ్బంది , తోపాటు రైతులు ప్రజలు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి డీఎస్పీ పి. భిక్షపతిరావు

- రంగాపురంలో బాలల భద్రత, మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు



**నల్లబెల్లి, మార్చి 10 (వుదయం జిల్లా ప్రతినిధి):** యువత మాదకద్రవ్యాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఉన్నత లక్ష్యాలతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని డీఎస్పీ పి. భిక్షపతిరావు సూచించారు. మంగళవారం నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామంలో బాలల భద్రత, మాదకద్రవ్యాల వ్యతిరేకతపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ. మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, గ్రామస్థులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించిన ఆయన, యువత పెడదోవ పట్టకుండా జాగ్రత్త వహించాలని కోరారు.గ్రామ సర్పంచ్ శ్రీమతి ఓరుగంటి మాధురి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సై గోవర్ధన్, డాక్టర్ పి. ఆచార్య, రెవెన్యూ ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శి (జీపీఓ) శ్యామ్, ఉప సర్పంచ్ రామ్మూర్తి, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలో ఇలాంటి చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇర్సులాపురం గిరిజన ఆశ్రమ పాఠశాల తనిఖీ



శ్రీనివాసరావు

**బయ్యారం,మార్చి 10 (వుదయం జిల్లా ప్రతినిధి):** బయ్యారం మండలం ఇర్సులాపురం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల బయ్యారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు తనిఖీ చేశారు.మధ్యాహ్న సమయంలో పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.అనంతరం 10వ తరగతి విద్యార్థులతో సమావేశమై 60 డేస్ యాక్షన్ ప్లాన్ గురించి మాట్లాడారు.మార్చి 14వ తేదీ నుండి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు బాగా రాసి పాఠశాలకు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు.అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయుల సూచనలను పాటించాలని అన్నారు.

ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, హాస్టల్ సౌకర్యాలు,పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యా,వసతి సౌకర్యాలను అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా.బి.శోభన్ బాబు,సర్పంచ్ సరోజినీ,సెక్రటరీ ప్రియా,వార్డెన్ లాలయ్య,రవి,కృష్ణవేణి, కాంతారావు,పిడి వాలు,తులసీదాస్, వెంకటేశ్వర్లు,రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంప్

**హైదరాబాద్ మార్చి 10 (వుదయం జిల్లా ప్రతినిధి):** డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం రామ్ నగర్ బస్తి వాసుల కోసం ఉచిత మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ క్యాంప్‌లో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను పొందారు.ఈ కార్యక్రమానికి జి.మాధవి నేతృత్వం వహించారు.ఈ కార్యక్రమంలో సాధారణ వైద్య పరీక్షలతో పాటు దంత (డెంటల్) పరీక్షలు మరియు కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వైద్య సలహాలు మరియు ఉచిత మందులు అందించారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంపులను డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ వివిధ ప్రాంతాల్లో నిరంతరం నిర్వహిస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ క్యాంప్ నిర్వహణలో సహకరించిన వైద్య బృందం, వాలంటీర్లు మరియు పాల్గొన్న ప్రజలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# మెగా ఆరోగ్య శిబిరం

### ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతమైన సేవలు



**భూపాలపల్లి మార్చి 10 (వుదయం జిల్లా ప్రతినిధి)** ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించగలమని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల ఆధ్వర్యంలో మెడికవర్ మరియు వైద్య ఆరోగ్య శాఖ సంయుక్తంగా మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించగలరని తెలిపారు. అందుకే ప్రభుత్వం ఉద్యోగుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తోందన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ఈ మెగా ఆరోగ్య శిబిరం ద్వారా వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సలహాలు అందిస్తున్నామని తెలిపారు.ఈ శిబిరంలో మెడికవర్, ప్రభుత్వ వైద్య బృందం రక్తపోటు, షుగర్, గుండె, కంటి సంబంధిత పరీక్షలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉద్యోగులకు ఆరోగ్య సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు,టిజిఓ కార్యదర్శి సునీల్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ మహమ్మద్ సంధాని, కార్యవర్గ సభ్యులు డా.మధుసూదన్, ఫణి కుమార్, డా వెంకన్న, సంతోష్, శ్రీనివాసరావు, స్వాతి టీజీఓ ప్రతినిధులు, మెడికవర్, ప్రభుత్వ వైద్యులు డా శ్రీదేవి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాయాలి

మహబూబాబాద్ డీఈఓ రాజేశ్వర్



**కొత్తగూడ మార్చి 10 (వుదయం ప్రతినిధి):** పదవ తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతో అధికారులు క్షేత్రస్థాయిలో పాఠశాలలను పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగానే కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి (డి ఈ ఓ) రాజేశ్వర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థుల ప్రీ-ఫైనల్ జవాబు పత్రాలను పరిశీలించిన డీఈఓ, విద్యార్థులకు పలు మెలకువలు నేర్పారు. పదవ తరగతి పరీక్షలను ఎటువంటి భయం లేకుండా, ఆత్మవిశ్వాసంతో రాయాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఉపాధ్యాయులకు మారుమూల ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించే సేవలే వారిని ఉన్నత శిఖరాలకు చేరుస్తాయని, అప్పుడే విద్యార్థులు మిమ్మల్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ఉద్బోధించారు.మధ్యాహ్న భోజనం & సైన్స్ మేళా: అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజన వంటగదిని పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సైన్స్ అధికారి శ్రీ అప్పారావు గారు మాట్లాడుతూ.... విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతికతపై ఆసక్తి పెంచేలా సైన్స్ మేళాలను నిర్వహించాలని, ప్రతి విద్యార్థిని ప్రోత్సహించాలని కోరారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రావు, డీఈఓ గారు అడిగిన ప్రశ్నలకు తగిన సమాధానాలు ఇచ్చి పాఠశాల పురోగతిని వివరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమన్, సుధాకర్, రాజ్ కుమార్, పాషా మియా, నర్సయ్య, సాంబయ్య, వసంత, జిమ్యాలాల్, సూరయ్య, శ్రీలత, మాధవి, మదన్మోహన్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




**కొత్తగూడ మార్చి 10 వుదయం ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల (ఎంపియూపిఎస్)లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఒకరోజు ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు, పాఠశాల బాధ్యతలను స్వీకరించి తమదైన శైలిలో రాణించారు.పాలనా పగ్గాలు చేపట్టిన విద్యార్థులు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో ముస్తాబై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల నిర్వహణలో కీలక బాధ్యతలను కింది విద్యార్థులు సమర్థవంతంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయురాలు (హెడ్.మాస్టర్): గట్ల సుమశ్రీ,మండల విద్యాధికారి (ఎం ఈ ఓ): జిమ్మిడి గౌతమ్వ్యాయామ ఉపాధ్యాయులు (పీడీ): ఈ.విగ్నేష్,టి. ప్రేమ్ బాధ్యతలు నిర్వహించడం జరిగింది. స్థానిక ఎంఈఓ గుమ్మడి లక్ష్మీనారాయణ పాఠశాలను సందర్శించి, విద్యార్థుల బోధనా తీరును, క్రమశిక్షణను పర్యవేక్షించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన కొనియాడారు.ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉదాత్తమైనది.అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి లలిత మాట్లాడుతూ.... సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయి ఆఫీసర్లుగా, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విధులను చక్కగా నిర్వహించిన విద్యార్థులకు ఆమె బహుమతులు అందజేసి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తీగల రమేష్, నామాల మోహన్, మడప బేబీ, కల్తీ రాధిక, గొగ్గల భారతి, ఆలూరి శంకర్, కేశబోయిన భరత్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం

డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు.



**ఆసిఫాబాద్ మార్చి 10 ( వుదయం ప్రతినిధి)** ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చిన 41 మందిని పరీక్షించగా అందులో 26 గురికి ఆపరేషన్ అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.అలాగే ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించబడునని, కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సిర్పూర్ శాసనసభ్యులు,ఫౌండేషన్ అధ్యక్షులు డా.పాల్వాయి హరీష్ బాబు తెలిపారు.

## మాగి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం



**నిజాంసాగర్, మార్చి 10 (వుదయం ప్రతినిధి):** నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో మంగళవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి వామన్‌రావు పాల్గొని గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు, మురికి కాలువలు, వీధుల శుభ్రపరిచే పనులను పరిశీలించారు. గ్రామాల్లో పారిశుధ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. 99 రోజుల ప్రణాళికలో రోజు వారి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని, ఈ కార్యక్రమం లో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గుర్రపు సుమిత్ర శ్రీనివాస్, ఎంపీడీవో అనిత రెడ్డి గ్రామ కార్యదర్శి భారతి ఉప సర్పంచ్ కవిత పందరి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ హరిత.

**ఆసిఫాబాద్ మార్చి10 (వుదయం ప్రతినిధి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం కౌటాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరిక్ష కేంద్ద్రాన్ని ఆకస్మికంగా తనిఖి చేసి పరీక్ష తీరును పరిశీలించి ఎంత మంది విద్యార్దులు పరీక్షలకు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరిండేంట్ ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ ప్రశాంతంగా పరీక్షలు జరిగేల చర్యలు తీసుకోవాలన్నారు. ఎండ తీవ్రతల దృష్ట్యా పరీక్ష కేంద్రం వద్ద త్రాగు నీరు, ఓ, ఆర్, ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.

ఈ కార్యక్రమంలో చీఫ్ సుపరిండెంట్లు, ఇన్విజిలేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే...పది లో పది పక్క

### ప్రముఖ సైకాలజిస్ట్ ప్రకాష్ బాణావత్

**జన్నారం,మార్చ్10(వుదయం విలేకరి)**
ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 10 జిపిఏ సాధించడం పక్కా అని ప్రముఖ సైకాలజిస్ట్ ప్రకాష్ బాణావత్ విద్యార్థులకు సూచించారు.జన్నారం మండల కేంద్రంలోని పిఆర్టియు భవన్ లో మంగళవారం రోజున బాలుర ఆశ్రమ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం ఏర్పాటు చేసి పరీక్షలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సైకాలాజిస్ట్ ప్రకాష్ బాణావత్ మాట్లాడుతూ... పరీక్షలు సమయం ఆసన్నమవుతుండటంతో పిల్లల్లో ఒత్తిడి,భయం పెరిగి ఆందోళన చెందుతారు. పరీక్షల భయాన్ని దూరం చేసుకోవాలంటే దృఢమైన సంకల్పం, ఆత్మవిశ్వాసంతో ఉండి ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని అన్నారు. పరీక్షలకు వెళ్లే రోజు ఉదయాన్నే నిద్ర లేచి చదువుకొని తేలికపాటి అల్పాహారం తీసుకుని 40 నిమిషాలు ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకునే విధంగా ప్రణాళిక తయారు చేసుకుంటే అద్భుతమైన విజయాలు సాధిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిరాజి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పురగిరి క్షత్రియ పెరిక సంఘ మండల నూతన కార్యవర్గం ఏర్పాటు



**జన్నారం, మార్చ్ 10(వుదయం విలేఖరి)** పురగిరి క్షత్రియ పెరిక సంఘం మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం రోజున సంఘ నాయకుల సమక్షంలో ఏర్పాటు చేసుకున్నారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు గా ఎంబడి సత్యం, ఉపాధ్యక్షులుగా పేరం శ్రీనివాస్,మెంగని వెంకటేష్,బెడద గోపాల్, మల్యాల మహేష్, కడార్ల రమేష్,ప్రధాన కార్యదర్శి గా గూడ అశోక్,జాయింట్ సెక్రటరీ గా కానగంటి దేవయ్య,కోశాధికారిగా పంచేర్పుల మహేష్,జాయింట్ కోశాధికారులుగా బొలిశెట్టి భూమయ్య,పేరం మహేందర్,ప్రచార కార్యదర్శి గా మెండ సురేష్, కార్యవర్గ సభ్యులుగా తిరుపతి,వెంకన్న, శ్రీనివాస్, జనార్ధన్,
సుభాష్, నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీకి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పెరిక కులస్తులు పాల్గొన్నారు.

## బెస్ట్ ఉమెన్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న ఏఈవో



జన్నారం, మార్చ్ 10(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని పోనకల్ ఏ ఈ ఓ మల్యాల త్రిసంధ్య బెస్ట్ ఉమెన్ ఎంప్లాయ్ అవార్డును అందుకున్నారు. మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలో మహిళ శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిని ఈ.సురేఖ చేతుల మీదుగా ఈ అవార్డును తీసుకున్నారు.ఉద్యోగరీత్యా ఆమె రైతులకు చేసిన పలు సేవలకు గాను అధికారులు ఈ అవార్డును అందజేశారు.అవార్డు అందుకున్న త్రి సంధ్య కు పలువురు అధికారులు, నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, అధికారులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల మార్చి 10 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మంగళవారం రోజనామా ఐతిమాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫజల్ బేగ్ నివాసంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఫజల్ బేగ్ ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ హరి చరణ్ రావు లను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జమాత్ ఎ ఇస్లామీ హింద్ జగిత్యాల స్థానిక అమీరుగా ఉన్న మహ్మద్ షోయబ్ ఉల్ హక్ తాలిబ్ ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఇతరులకు రంజాన్ మాసం మహత్యం గురించి ఒక పుస్తికను అందజేశారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అందరికీ పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహ్మద్ షోయబ్ ఉల్ హక్ తాలిబ్ (అమీర్, జమాత్-ఎ-ఇస్లామీ హింద్ జగిత్యాల) హరి చరణ్ రావు దామోదర్ రావు జుబేర్ తదితరులు పాల్గొన్నారు

# 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ రక్షణ

### గర్భాశయ క్యాన్సర్ నివారణకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం
### ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వ్యాక్సిన్ పంపిణీ







**ధర్మపురి,మార్చి 10(వుదయం ప్రతినిధి):**
మహిళలను వేధిస్తున్న గర్భాశయ క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్) మహమ్మారిని తరిమికొట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక అడు గు వేసిందని ధర్మపురి సిహెచ్ సి సూపరిం డెంట్ డా.రవి అన్నారు.ధర్మపు రిలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యార్థులకు హెచ్ పి వి వ్యాక్సిన్ ను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘనబట్ల. దినేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా డా.రవి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 14 ఏళ్ల వయస్సు గల బాలికలకు హ్యూమన్ పాపిల్లో మా వైరస్ (హెచ్ పి వి) వ్యాక్సి న్‌ను ఉచితంగా అందించాలని నిర్ణయిం చింది. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపట్టిందన్నారు.?భారతదేశంలో మహి ళల్లో గర్భాశ య క్యాన్సర్ రెండో అత్యం త సాధారణ క్యాన్సర్‌గా ఉందని,2024 అంచనాల ప్రకారం దేశంలో సుమారు 78,499 కొత్త కేసులు నమోదవగా, 42,392 మంది మృత్యువాత పడ్డారు. ఈ ముప్పు నుంచి భవిష్యత్తు తరా లను రక్షించేందుకు టీకా ఒక్కటే సరైన మార్గమని నిపుణులు స్పష్టం చేస్తున్నా రన్నారు.?వ్యాక్సిన్‌పై సామాజిక మాధ్య మాల్లో వస్తున్న వదంతులను నమ్మవ ద్దని అన్నారు.ఈ టీకా కొత్తదేమీ కాదు, 2006 నుండి ప్రపంచవ్యాప్తంగా వాడు కలో ఉంది.సాధారణ ఇంజక్షన్ల మాది రిగానే స్వల్ప జ్వరం లేదా నొప్పి తప్ప, దీనివల్ల ఎలాంటి తీవ్రమైన అనారోగ్యం కలగదని తెలిపారు.ఈ టీకా వల్ల సంతానలేమి కలుగుతుందనేది అబ ద్ధం అని,దీనికి సైంటిఫిక్ ఆధారాలు లేవన్నారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న క్వాడ్రివా లెంట్ టీకా ఒక్క మోతాదు తోనే గరిష్ట రక్షణ లభిస్తుంది.??ప్రస్తుతం ప్రైవేట్ మార్కెట్‌లో అత్యంత ఖరీదైన ఈ వ్యాక్సిన్‌ను,తెలం గాణ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో 14 ఏళ్ల బాలిక లకు ఉచితంగా పంపిణీ చేస్తోం దన్నారు.అర్హులైన బాలికల తల్లిదండ్రులు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి తమ పిల్లలకు టీకా వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పవన్ కుమార్ డా.రాజు,డా.శ్రావణ్ కుమార్, డా.రాము,డా.ఝాన్సీ,డా.స్వాతి,
డా.మానస,డా.అఫ్రిన్,డా.ముద్దశ్రీ,
డా.రాజ్ కుమార్ ,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి

ఏకాంత ఉత్సవం

**ధర్మపురి మార్చి 10 (వుదయం ప్రతినిధి):**
ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఏకంతోత్స వాలు కన్నుల పండుగగా నిర్వ హించారు. స్వామి వారి ఏకాంత ఉత్సవాల సందర్భం గా వివిధ రకాల పుష్పాలతో స్వామివారి మూలవిరాట్టును సర్వా సర్వాంగ సుందరంగా అలంకరింప చేశారు.రాత్రి ప్రారంభమై అర్ధరాత్రి వరకు కొనసాగిన ఏకాంత ఉత్సవా లలో ముందుగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవ మూర్తులను అలంకరించి గరుడ స్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వ హించారు అనంతరం వేదపండి తుల మంత్రోచ్చారణల సంగీత నృత్యాలతో బోయితోఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేశారు.అనంతరం కార్యనిర్వహణాధికా రి సంకటాల శ్రీనివాస్ అధ్వర్యం లో కందాలై పురుషోత్త మాచార్య నేతృత్వంలో ఉప ప్రధాన అర్చకు లు నేరెళ్ల శ్రీనివాసాచా ర్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివా సాచార్యులు,నంబి నరసింహ మూర్తి,



వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ పాలెపు ప్రవీణ్ శర్మ, రుత్వికులు ఆలయ ప్రాంగణంలో సర్వాంగ సుందరంగా అలంకరించిన కల్యాణ మండపంలోని ఉయ్యా లలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారినిపవళింపు గావించి సాంప్రదాయ రీతిలో ఏకాంత ఉత్సవాలు నిర్వహించారు అనంతరం పవళింపుసేవ నీరాజనం ప్రసాద వితరణ గావించారు.**ఘనంగా ఉగ్ర నరసింహ స్వామి పుష్పయాగం**శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మో త్సవాల్లో భాగంగా మంగళవారం యజ్ఞ చార్యులు కందాల పురు షోత్తం ఆచార్యులు ముఖ్య అర్చ కులు నంబి శ్రీనివాసాచార్యులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, నంబి నరసింహమూర్తి, వేద పండితుల ఆధ్వర్యంలో ఉగ్ర నరసింహ స్వామి నాగవెల్లి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పుష్పాలతో అలంకరించిన పీఠం పై స్వామి వారిని ఆశీనులను చేసి శ్రీ ఉగ్ర నరసింహ స్వామి పుష్ప యాగాన్ని ఘనంగా నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో సూపరిం డెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ ఆల్వాల్ శ్రీనివాస్,జూనియర్ అసిస్టెంట్ వావిలాల. తిరుపతి ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు భారీగా తరలిన తెలంగాణ ఉద్యమకారులు

**ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**

**పెద్దపల్లి మార్చి 10 (వుదయం ప్రతినిధి)**
పెద్దపల్లి జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు మంగళవారం హైదరాబాద్‌లో గన్ పార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యమం మిలియన్ మార్చ్ కార్యక్రమానికి భారీ ఎత్తున తరలివెళ్లారు. రాష్ట్ర కన్వీనర్ మరియు జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఉద్యమకారులు సుల్తానాబాద్ నుండి బయలుదేరారు.ఈ సందర్భంగా ముందుగా పెద్దపల్లి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి, కొబ్బరికాయ కొట్టి బస్సును ప్రారంభించారు. అనంతరం "జై తెలంగాణ -- తెలంగాణ అమరవీరులకు జోహార్" అంటూ నినాదాలు చేస్తూ హైదరాబాద్‌కు బయలుదేరారు.ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దాదాపు 13 సంవత్సరాల పాటు నిరంతరంగా పోరాటం చేశామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడితే తమ బతుకులు మారుతాయని నమ్మకంతో ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఉద్యమాన్ని ముందుకు నడిపామని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అనేక మంది ఉద్యమకారులు ఉన్నారని, రాష్ట్ర సాధన కోసం తమ ఆర్థిక వనరులను ఖర్చు చేసి తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. కనీసం ఇప్పుడు అయినా ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కోరారు. ఇటీవల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఉద్యమకారులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం పట్ల ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే మంత్రి శ్రీధర్ బాబు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు గారు , రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ గారు, ఎంపీ వంశీ గార్ల నాయకత్వంలో ఈ ప్రాంత ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు దొబ్బడ చంద్రకళ, నూనె రాజేశం, బింగి రాజు, మంతిని విజయ్ కుమార్, గోగుల రాజిరెడ్డి, చర్లపల్లి సురేష్ గౌడ్, ఆల శ్రీనివాస్ రెడ్డి, లలితా ఠాగూర్, కందుల అశోక్ పటేల్, జనగామ రవి, గుజ్జుల పద్మ, జ్యోతి ఠాగూర్, మద్దెల సంజీవ్, కట్ల ప్రతాప్, గోవిందుల ఎల్లస్వామి, గుర్రాల వీరేశం, పంగ రవి తదితరులు పాల్గొన్నారు.






## అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన

**జన్నారం, మార్చ్ 10(వుదయం విలేకరి)** జన్నారం పట్టణంలోని స్లేట్ ఎక్సెలెన్స్ పాఠశాల విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.మంగళవారం రోజున ఉదయం ఆ పాఠశాలలో జన్నారం అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే అత్యవసర పరిస్థితిలో అగ్ని ప్రమాదం నుండి ఎలా తప్పించుకోవాలి, అలాగే ఏదైనా అగ్ని ప్రమాదం సంబంధించినప్పుడు వెంటనే తమకు తెలియజేయాలని పలు సూచనలు చేసి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్లేట్ పాఠశాలల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ రజిత రెడ్డి, ప్రిన్సిపల్ షీరీన్ ఖాన్, ఏవో కృష్ణ, ఉపాధ్యాయులు సంతోష్, నాగేష్, నాగరాజు,విద్యార్థిని విద్యార్థులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం ఆపాలి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన

**టిటి దొడ్డి సర్పంచ్ ఎద్దుల రాముడు**



అలంపూర్ మార్చి 10 (వుదయం ప్రతినిధి)
జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం టీటీ దొడ్డి గ్రామంలో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఇంటి నిర్మాణం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ కి గ్రామ సర్పంచ్ ఎద్దుల రాముడు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో గోవిందమ్మ భర్త రాముడు వారి కుమారులు ఫ్లాట్ నెంబర్ 74 ప్రక్కన ప్రభుత్వ రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం చేస్తున్నారు. ఇట్టి విషయమై పంచాయతీ సెక్రెటరీ కి ఎంపీడీవో కి తెలియజేశారు. వారు వచ్చి ఇంటి నిర్మాణం ఆపాలని వారికి తెలిపిన మీరు ఏం చేసుకుంటారు చేసుకోండి అని అన్నారు. కావున ఇట్టి వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందిస్తూ ఐజ ఎంపీడీవోకి చరవాణి ద్వారా నిర్మాణం ఆపాలని ఆదేశాలు ఇచ్చారని గ్రామ సర్పంచ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలోగ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**ముఖ్య అతిథులుగా జువ్వాడి బ్రదర్స్**





కోరుట్ల మార్చి 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కింగ్స్ గార్డెన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఇట్టి ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు విచ్చేశారు ఈ సందర్భంగా జువ్వాడి బ్రదర్స్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ మహమ్మద్ షాహేద్ ఉల్ అహ్మద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు



## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, వుదయం బ్యూరో మార్చి -10
త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ ప్రతినిధులతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. అలారం, ఫైర్ సేఫ్టీ పరికరాలు పరిశీలించారు. సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ సిబ్బందికి తెలిపారు. ఎన్నికల సామాగ్రి భద్రత అత్యంత ముఖ్యమని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు.
జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఏ ఇ లలిత, ఎన్నికల డిటి అన్సారీ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి ఎం. కిషోర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్ బాబు, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టీఆర్ కృష్ణప్రసాద్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## పాలకులే పనిమనిషిలు అయిన వేళ

### చీపురు పట్టి సిబ్బందితో కలిసి పని చేస్తున్న దమ్మపేట పంచాయతీ పాలకవర్గం





దమ్మపేట మార్చి 10 (వుదయం ప్రతినిధి ): ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం దమ్మపేట పంచాయతీ పాలకవర్గ సభ్యులు పని మనుషులుగా మారి చెత్త గల ప్రదేశాలను పారిశుధ్య సిబ్బందితో కలిసి శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ తేజరాణి పాల్గొని చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. మర్రి భక్తాంజనేయ స్వామి ఆలయం ప్రక్కన గల పంచాయతీ స్థలం, పశువుల ఆసుపత్రి, వాసవి క్లబ్ ప్రక్కన గల ప్రదేశాలను పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించారు. గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టిన పాలక వర్గం సభ్యులు పారిశుధ్య డ్రైవ్‌లో భాగంగా చెత్త తొలగింపు, రోడ్ల శుభ్రత, డ్రైనేజీల క్లీనింగ్ మరియు ఇంటింటికీ తడి/పొడి చెత్త వేరు చేయడం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇలా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పంచాయతీ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులను గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి, రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, బత్తుల సాయి, రూప రాంబాబు, చాట్ల శ్రీను, ఉయ్యాల లక్ష్మీనారాయణ, సిబ్బంది విజయ్, సింగ్, గణేష్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పశు సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

### మున్సిపల్ చైర్మన్ కుసుమ వెంకటరత్నం బాబు

కోదాడ, మార్చి 10(వుదయం)



కోదాడ పట్టణ ప్రాంతీయ పశువైద్యశాలలో గాలికుంటు వ్యాధి నివారణ ఉచిత టీకా కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ప్రారంభించారు.
మార్చి 10 నుంచి ఏప్రిల్ 9 వరకు నిర్వహించే 8వ విడత టీకా కార్యక్రమంలో పట్టణంలోని ప్రతి పశువుకు టీకా వేయించుకోవాలని పశుపోషకులకు సూచించారు. చికిత్స కంటే నివారణ మేలని గుర్తుంచుకుని పశువులను గాలికుంటు వ్యాధి నుండి కాపాడుకోవాలని తెలిపారు. జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక అధికారి డా. బోడేపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలోని పశువులన్నింటికీ టీకాలు వేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. పెంటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, పశువైద్యాధికారి డా. సిరిపురపు సురేంద్ర, సిబ్బంది చంద్రకళ, కర్ణ, సాగర్ పాల్గొన్నారు.

# మద్యం మత్తులో బైక్ నడిపి యువకుడి మృతి...

**మృతికి కారణమై నిందితుడికి 8 సంవత్సరాల జైలు...**
**బైక్ యజమానికి 20 వేల రూపాయల జరిమానా...**
**మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన... జైలు తప్పదు...**
**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

జగిత్యాల మార్చి 10 (వుదయం ప్రతినిధి) మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఒక యువకుడి ప్రాణం తీసిన కేసులో జగిత్యాల కోర్టు సంచలన తీర్పు వెలువరించింది నిందితుడికి 8 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు లైసెన్స్ లేని వ్యక్తికి వాహనం ఇచ్చిన బైక్ యజమానికి 20 వేల రూపాయల జరిమానా విదిస్తూ జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి రత్న పద్మావతి తీర్పు వెలువరించారు వివరలోకి వెళ్తే ... 2022 ఆగస్టు 9న మెట్‌పల్లి మండలం వెంపేట గ్రామానికి చెందిన మారంపెల్లి నవీన్ కుమార్ మద్యం సేవించి తన బంధువు మారంపెల్లి అంజయ్యకు చెందిన రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ (టి ఎస్ 21 ఎల్ 3365) బైక్‌ను తీసుకొని అతివేగంగా యూసుఫ్‌నగర్ వైపు వెళ్లాడు అతిగా వేగంగా వస్తున్న నవీన్ యూసుఫ్ నగర్ క్రాస్ రోడ్ వద్ద ఎదురుగా వస్తున్న హెచ్‌ఎఫ్ డీలక్స్ బైక్‌ను ఢీకొట్టాడు ఈ ప్రమాదంలో గుండంపల్లి గ్రామానికి చెందిన శివరాత్రి సాగర్ (22) అక్కడికక్కడే మృతి చెందగా అతని తల్లి లక్ష్మి తీవ్రంగా గాయపడ్డారు ఈ ఘటనపై మృతుడి తండ్రి శివరాత్రి రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయగా మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్ శ్రీను కేసును దర్యాప్తు చేసి నిందితుడి రక్త నమూనాలను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించారు పరీక్షల్లో నిందితుడు మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా వాహనం ఇచ్చినందుకు బైక్ యజమానిపై కూడా అభియోగాలు నమోదు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు సాక్షులను విచారించిన గౌరవ న్యాయమూర్తి రత్న పద్మావతి మంగళవారం నిందితుడు నవీన్ కుమార్ (డ్రైవర్). 8 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 10 వేల రూపాయల జరిమానా అంజయ్య (వాహన యజమాని) లైసెన్స్ లేని వ్యక్తికి బైక్ ఇచ్చినందుకు 20 వేల రూపాయల జరిమానా విదిస్తూ తీర్పునిచ్చారు మద్యం సేవించి వాహనం నడపడం అనేది కేవలం ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన మాత్రమే కాకుండా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీసే అత్యంత ప్రమాదకరమైన చర్య అని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పేర్కొన్నారు ఒక వ్యక్తి మద్యం మత్తులో వాహనం నడపడం వల్ల తన ప్రాణం మాత్రమే కాదు రహదారిపై ప్రయాణిస్తున్న ఇతర నిరపరాధుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తాడని తెలిపారు ఇలాంటి ఘటనల్లో నిందితులకు చట్టపరంగా కఠినమైన శిక్షలు విధించబడతాయని జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు కూడా పడే అవకాశముందని హెచ్చరించారు అంతేకాకుండా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగిన ప్రమాదాల్లో మరణాలు సంభవిస్తే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు అలాగే వాహన యజమానులు కూడా తమ వాహనాలను ఎవరికి ఇస్తున్నారో ఎంతో జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులకు లేదా మద్యం సేవించిన వ్యక్తులకు వాహనం ఇవ్వడం చట్టపరంగా తప్పు మాత్రమే కాకుండా ప్రమాదం జరిగితే వాహన యజమానికీ బాధ్యతలు మరియు శిక్షలు తప్పవని తెలిపారు కేసును సమర్థంగా దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన మెట్‌పల్లి సిఐ ఎల్ శ్రీను పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిహెచ్ రామకృష్ణ రావు సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్ సిఎంఎస్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ కోర్టు కానిస్టేబుల్ రంజిత్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు

# సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు

**నోవహమో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ చెన్నై వారి క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ ఉద్యోగాలకు ఎంపిక**




**సత్తుపల్లి మార్చ్ 10(వుదయం ప్రతినిధి ) :** సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు మరోక ప్రముఖ సాఫ్ట్ వెర్ కంపెనీ అయిన నోవహమో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ చెన్నైవారి క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లో సాఫ్ట్ వెర్ ఇంజనీర్ ఉద్యోగాలకు 01) సియస్ఈ, 02) సి యస్ యం, 03) ఏఐ డ డియస్, 04) ఈసిఈ ప్రస్తుతం నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు 17మంది ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ డ కరస్పాండెంట్ శ్రీ దాసరి.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నోవహమో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిదులు విద్యార్థినీ, విద్యార్థలకు ఇంటర్వ్యూలు నిర్వహించటం జరిగింది. ఈ ఇంటర్వ్యూలకు కళాశాల నుంచి 66మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరు అయినట్లు చెప్పారు. ఈ ఇంటర్వ్యూలను కంపెనీ యొక్క విధానంలో ఆన్లైన్లో రాతపరీక్ష, టెక్నికల్ రౌండ్, హెచ్ఆర్ రౌండ్ మరియు మౌఖిక ఇంటర్వ్యూ ద్వారా సాఫ్ట్వేర్ ఇంజినీర్లుగా 17మందిని ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగిందని కంపెనీ ప్రతినిదులు యస్.హరిత (మేనేజింగ్ డైరెక్టర్) టెక్నికల్ హెడ్, వై.అబిషా రెడ్డి హెచ్ ఆర్ మేనేజర్, కె.ప్రసాద్ హెచ్ ఆర్ కో-ఆర్డినేటర్ తెలిపారు. కళాశాల సెక్రటరీ డకరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అదే విధంగా సాఫ్ట్వేర్ డెవలపర్ ఇంజినీర్లుగా 01)సియస్ఈ విభాగం నుంచి 06మంది, 02)సి యస్ యం విభాగం నుంచి 05మందిని, 03)ఏఐ డ డియస్ విభాగం నుంచి 04 మందిని, 04)ఈసిఈ విభాగం నుంచి 02మందిని మొత్తం: 17 మంది ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు. ఈఇంటర్వ్యూలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో తమ కళాశాల, విద్యార్థినీ, విద్యార్థులకు మాత్రమే నిర్వహించటం జరుగుతుందని చెప్పారు. 66మంది విద్యార్థినీ, విద్యార్థులు ఇంటర్వ్యూ లకు హాజరు అయితే మొత్తం: 17మంది సాఫ్ట్ వెర్ ఇంజనీర్ ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు. ఆన్లైన్ రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా సాఫ్ట్ వెర్ ఇంజినీర్లుగా కొలువులు సాధిస్తున్న పరంపరలో మరో అద్భుత అవకాశం అందిపుచ్చుకున్న తమ కళాశాల ఆణిముత్యాలు అత్యున్నత ప్రతిభ కనబరచి సాఫ్ట్ వెర్ ఇంజినీర్లుగా ఉద్యోగం సాధించారని వీరి యొక్క విద్య నైపుణ్యం క్షుణ్ణంగా పరిశీలించి వినూత్నవిషయాలపై విద్యార్థినీ, విద్యార్థులు కలిగి ఉన్న అవగాహన ద్వారా సాఫ్ట్ వెర్ ఇంజినీర్లుగా వివిధ కేటగిరిల్లో ఇంజినీర్ల ఉద్యోగానికి ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ఇంజనీరింగ్ చివరిసంవత్సరం పూర్తి అయిన వెంటనే ఉద్యోగంలో చేరవలసి ఉంటుందని ఉద్యోగాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు చెన్నైలో ఉద్యోగం చేయవలసి ఉంటుందని వీరికి జీతం సంవత్సరానికి 3.4 ఎల్ పి ఏ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు .
ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్ గా విద్యార్థినీ, విద్యార్థినీలకు అభినందనలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలో చదువుతుండగానే మంచి యం యన్ సి కంపెనీలో ఉద్యోగం సాధించాలని ప్రతి ఒక్కరూ కలలు కంటున్నారు. కానీ ఈ పోటీ ప్రపంచంలో అది అంత ఈజీ అయిన పనికాదు. ఈ డిజిటల్ ప్రపంచంలో కేవలం సబ్జెక్టు పరిజ్ఞానంతో పాటు సాంకేతిక నైపుణ్యాలపైన మంచిపట్టు అవసరమే అలాగని క్యాంపస్ ప్లేస్మెంట్ లో ఒక్కసారి ఉద్యోగం వస్తే జీవితంలో స్థిరపడినట్లే అనుకోవచ్చు నేటి జాబ్ మార్కెట్లో కొత్త నైపుణ్యాలను ఒడిసి పట్టడంలో నిత్యం నిత్యవిద్యార్థిగా ఉండవలసిన అవసరం ఉంది ఈ నేపథ్యంలో క్యాంపస్ ప్లేస్మెంట్ లో ఉద్యోగం కొట్టాలని ముందుగానే సన్నద్ధం అయి ఉండాలి. పోటీతత్వం పెరగడం ఏఐ విస్తరించడం ఉద్యోగం మార్కెట్లో ఒడిదుడుకుల నేపథ్యంలో ఏ ఉద్యోగం అయినా సరే నిలదొక్కుకోవడం మంచిది అందువల్ల కళాశాలలో విద్యనభ్యసిస్తుండగానే కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలి. ఈ నేపథ్యంలో క్యాంపస్ ప్లేస్మెంట్ లో ఉద్యోగం కోసం ముందుగానే సన్నద్ధం అవ్వాలని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ యాకూబ్ , కళాశాల ట్రైనింగ్డ ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ డియన్ వి కృష్ణారెడ్డి , అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు . డిపార్ట్ మెంట్ ప్లేస్ మెంట్ ఇన్ చార్జీలు,

కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్ ఉద్యోగ అర్హత సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. సాఫ్ట్ వెర్ ఇంజినీర్లుగా వివిధ కేటగిరిల్లో ఇంజినీర్ల ఉద్యోగానికి ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి కంపెనీ ప్రతినిదులు యస్.హరిత (మేనేజింగ్ డైరెక్టర్) టెక్నికల్ హెడ్, వై.అబిషా రెడ్డి హెచ్ ఆర్ మేనేజర్, కె.ప్రసాద్ హెచ్ ఆర్ కో-ఆర్డినేటర్ మరియు కళాశాల ట్రైనింగ్డ ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్:డియన్ వి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# మార్చి 12న ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**శిక్షణ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి**
**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పట్ల అవగాహన**
**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై సీఎస్ నిర్వహించిన వీసీలో పాల్గోన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం, వుదయం బ్యూరో మార్చి -10:మార్చి 12న భక్త రామదాసు కళాక్షేత్రంలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు వంటి ప్రజా ప్రతినిధులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, ఫైల్ క్లియరెన్స్, మార్చి12న సర్పంచ్, కౌన్సిలర్ లకు ఏర్పాటు చేయనున్న శిక్షణ కార్యక్రమంపై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అంశంపై ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, ఫైల్స్ క్లియరెన్స్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. క్షేత్ర స్థాయి సందర్శనలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ల భాగస్వామ్యం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో ఉండటం గమనించినట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి 12న భక్త రామదాసు కళాక్షేత్రంలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి ప్రజా ప్రతినిధికి ఆహ్వానం అందేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం వివిఐపి, వి.ఐ.పి. లకు ఆహ్వానం అందేలా జాగ్రత్తలు పాటించినట్లు అన్నారు. శిక్షణ కార్యక్రమానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు అవసరమైన ఆహారం, ఇతర ఏర్పాట్లు కూడా కల్పించామని, ఆడియో, వీడియో వ్యవస్థ సరిగ్గా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఉదయం సెషన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ, 10 థీమ్స్ లో వివిధ శాఖల ద్వారా చేపట్టే పనులు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంపై అవగాహన కల్పిస్తామని, లంచ్ అనంతరం పిఆర్ చట్టం, మున్సిపల్ చట్టంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం సంబంధించి మినెట్ టు మినెట్ ప్రోగ్రాం షెడ్యూల్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. పిఆర్ చట్టంపై ఇది వరకే శిక్షణ అందించినందున, దానికి కొంత సమయం కేటాయించి, మున్సిపల్ యాక్ట్ ముఖ్యమైన అంశాలు క్లియర్ గా తెలిసేలా అవగాహన




కల్పించాలన్నారు. శిక్షణ కార్యక్రమం అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఉండేలా ఇంటారాక్టివ్ సెషన్ పెట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, విద్య, వైద్య శాఖలో చేపడుతున్న చర్యలు వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, వాటి అమలులో ఎదురయ్యే ఇబ్బందులు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి కూడా స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, సీపీఓ ఏ. శ్రీనివాస్, డిఆర్డిఓ కె. శ్రీరాం, డిపిఓ రాంబాబు, మునిసిపల్ కమీషనర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

**కరస్పాండెంట్ శరత్ కుమార్**
**వైభవంగా 4వ వార్షికోత్సవవేడుకలు**

నారాయణఖేడ్, మార్చి10(వుదయం) : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని తక్షశిల విద్యాలయంలో నాలుగో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మంగళవారం పాఠశాల ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలతో చేసి కార్యక్రమాన్ని ప్రాంరభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శరత్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించడానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు విద్యా బోధన చేపట్టి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక విభాగం, క్రీడల్లో రాణించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు.

## రెడ్యా తండాలో సీసీ రోడ్ల పనులు ప్రారంభం

ఊర్కొండ, మార్చి 10 (వుదయం) :నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం రెడ్యా తండాలో ప్రతి వీధిలో సీసీ రోడ్లు వేయడమే మా ప్రజా పాలన లక్ష్యమని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు జర్పులావత్ రమేష్ నాయక్ అన్నారు. ఊర్కొండ మండలం గుండ్లగుంట పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రెడ్యా తండాలో సీసీ రోడ్ల పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో ప్రతి గ్రామంలోని ప్రతి వీధిలో అంతర్గత రోడ్లను సిసి రోడ్లుగా మార్చడమే మా ప్రభుత్వ ధ్యేయమని, అభివృద్ధి అంటూ జరుగుతుందంటే మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి జడ్చర్ల నియోజకవర్గంలో ఊర్కొండ మండలానికి అభివృద్ధిలో పెద్దపీట వేస్తున్నారని వారికి మా అభినందనలు, ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

# రెండవ సంవత్సరంలో అడుగు పెట్టబోతున్న ప్రవళికకు శుభాకాంక్షలు



గద్వాల మార్చి 10(వుదయం ప్రతినిధి): వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని జూరాల గ్రామానికి చెందిన ఈరోజి రావు సునీత బాయి దంపతుల గారాల మొట్టమొదటి కుమార్తె ప్రవళిక ఒకటవ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్నటికీ తరగని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సుఖశాంతులను ప్రసాదించాలని ఉరుకుంద వీరన్న స్వామి ఆశీస్సులు సకల దేవతల ఆశీస్సులు ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరెన్నో ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని వాళ్ళ నాన్నమ్మ ఇందిరా బాయ్ తాతయ్య ఉరుకుందరావు బాబాయ్ వీరేష్ కోరుతున్నరు తల్లిదండ్రులు ఈరోజి రావు సునీత బాయి మేనత్తలు పెద్ద అత్త పెద్ద మామ పల్లవి బాయ్ వినోద్ కుమార్ చిన్న అత్త నాగేశ్వరి బాయ్ కుటుంబ సభ్యులు ఇలాంటి పుట్టినరోజులు మరి ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయ పూర్వక ఒకటవ సంవత్సరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ ...

**– పేద మధ్య తరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆసరా...**
**– కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల మార్చి 10 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 10 లక్షల 60 వేల రూపాయల విలువైన 20 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల విద్యా వైద్యం క్రీడల పట్ల పెద్ద పీట వేస్తున్నారని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద మధ్య తరగతి ప్రజలు అనారోగ్య సమస్య వల్ల ఆస్పత్రిలో చేరి వైద్యం నిమిత్తం ఖర్చుయిన డబ్బులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కోరుట్ల నియోజకవర్గానికి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఖర్చుయిన డబ్బులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు కోరుట్ల నియోజకవర్గానికి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమ కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చుయిన వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేసిందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని అందులో భాగంగానే అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియాని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు కావున ప్రజలందరూ ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. బెల్ట్ షాపుల నియంత్రణ కు అందరు సహకరించాలి... గ్రామాల్లోని బెల్ట్ షాపుల నియంత్రణ కు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు బెల్ట్ షాపుల వల్ల గ్రామాల్లో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని కావున బెల్ట్ షాపుల నియంత్రణ వల్లనే ప్రమాదాలను నివారించవచ్చునని సూచించారు.

# ఈవీఎం గోదాం తనిఖీ...

**– భద్రత ఏర్పాట్లు సిసి కెమెరాల పని తీరులను పరిశీలన...**
**– జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల మార్చి 10 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ దరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతి నెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత సిసి కెమెరాల పని.తీరు సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. గోదాం వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కలెక్టరేట్ ఏవో హకీమ్ జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ పీ వీ వాక్సినేషన్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి



గద్వాల మార్చి 10 (వుదయం ప్రతినిధి): జిల్లా ఆస్పత్రిలో మంగళవారం 14 సంవత్సరాల బాలికలకు" హెచ్పీవీ ( హ్యూమన్ పాపిలోమా వైరస్ ) వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గద్వాల మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి, అసిస్టెంట్ కలెక్టర్ నర్సింగరావు, 20వ వార్డు కౌన్సిలర్ నరసింహులు పాల్గొన్నారు. మహిళల్లో గర్భాశయ ముఖ ద్వారం కు వచ్చే క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హెచ్పీవీ వ్యాక్సిన్ కార్యక్రమంలో, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ కే సిద్ధప్ప ఆధ్వర్యంలో హెచ్ పి వి వాక్సినేషన్ రిబ్బన్ కట్ చేసి 14 సంవత్సరాల బాలికకు వ్యాక్సిన్ వేయించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రతిరోజు జిల్లా ఆస్పత్రిలో హెచ్పీవీ వ్యాక్సిన్ వేస్తారని, 14 సంవత్సరాల దాటిన బాలికలు ఇట్టి వ్యాక్సిన్ను ఉచితంగా వేయించుకోవాలని ఆమె తెలిపారు. జిల్లాకు ఇప్పటివరకు వ్యాక్సిన్ 1326 డోస్తులు వచ్చాయని, వ్యాక్సిన్ అయిపోగానే విడతల వారిగా జిల్లాకు వస్తుందని సందర్భంగా తెలిపారు.. ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సిద్ధప్ప మాట్లాడుతూ బాలికలు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, కన్సల్ట్ ఫామ్ తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె సంధ్యా కిరణ్ మై, ఇమ్యునైజేషన్ అధికారి, జిల్లాఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ ఇందిరా, ఆర్ఎంవో హేమలత, డాక్టర్ మాలకొండయ్య, డాక్టర్ నవీన్ క్రాంతి, నర్సింగ్ సూపర్ ఇంటెండెంట్ తిలక్, నర్సింగ్ ఆఫీసర్ తారామణి, జిల్లాస్పత్రి సిబ్బంది జిల్లా వైద్య సిబ్బంది డిపిహెచ్ఎన్ఓ వరలక్ష్మి డివిఎల్ఎం నరేంద్రబాబు, జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్, హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి, సీసీ వెంకటేష్, ఎంసీపి సెంటర్, పీపీ యూనిట్, గద్వాల అర్బన్ సెంటర్స్ సిబ్బంది, సూపర్వైజర్స్ సుబ్బలక్ష్మి, షేకమ్మ, ఏఎన్ఎమ్ లు స్వర్ణలత, లక్ష్మీదేవి, గ్రేస్, రాములమ్మ, సువర్ణ, నవీన, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే వర్ధంతి వేడుకలు...



జగిత్యాల మార్చి 10 (వుదయం ప్రతినిధి) భారతీయ సామాజిక వ్యవస్థ లో శతాబ్దాలుగా దళిత బహుజనులతో పాటు దూరమైన మహిళల విద్యాభివృద్ధి హక్కుల కోసం కృషి చేసిన తొలి తరం మహిళా విప్లవ జ్యోతి సావిత్రీ బాయి పూలే అని టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు మంగళవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ టీబీసీ జేఏసీ జిల్లా శాఖ ల ఆధ్వర్యంలో భారతదేశంలో మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే వర్ధంతి వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయా సంఘాల ప్రతినిధులకు మహాత్మా జ్యోతి రావు పూలే సావిత్రీ బాయి పూలే మహనీయుల చరిత్ర పుస్తకాలను హరి అశోక్ కుమార్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో టీబీసీ జేఏసీ సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ జిల్లా పెన్షనర్ల ప్రధాన కార్యదర్శి పిసి హన్మంత్ రెడ్డి సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్ బీసీ జేఏసి మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ బీసీ సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు పూసాల అశోక్ రావు వెల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ నాయిని సంజీవ రావు ప్రసాద్ గంగం జలజ కరుణ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ మానుకోవాలి...

**– కేంద్ర ప్రభుత్వ వైఖరి మారాలి...**
**– ప్రైవేటీకరణతో అన్ని వర్గాలకు పెనుముప్పు...**
**– విద్యుత్ ఉద్యోగుల జేఏసి నిరసన...**




జగిత్యాల మార్చి 10 (వుదయం ప్రతినిధి) విద్యుత్ సంస్థల ప్రైవేటికరణను ప్రభుత్వం మానుకోవాలని సర్వజనులకు ముప్పుతెచ్చే ఈ బిల్లు ను రద్దు చేయాలని విద్యుత్ ఉద్యోగుల జేఏసి నేతలు డిమాండ్ చేశారు మంగళవారం జాతీయ స్థాయి నిరసన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల విద్యుత్ సర్కిల్ ఆఫీస్ ఎదుట కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్థల ప్రైవేటి కరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను వెంటనే నిలిపి వేయాలని ప్రైవేటీకరణతో ఇప్పుడు ఉన్న ఉద్యోగులకు తీవ్రమయిన నష్టం తీరని అన్యాయం జరగడమే కాకుండ నిరుద్యోగులకి ప్రభుత్వ కొలువులు రావని చెప్పారు అలాగే రైతులకి సామాన్య ప్రజలకి చిన్న మధ్య తరగతి పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న అన్ని సబ్సిడీలను క్రమ క్రమంగా ఎత్తి వేయాల్సి వస్తుందని విద్యుత్ చార్జీలు ప్రతి సంవత్సరం ఏప్రిల్ లో పెరుగుతాయన్నారు అలాగే ప్రజల సొమ్ముతో కార్మికుల చెమటని చిందించి దశాబ్దాలుగా నిర్మించుకున్న వందల కోట్ల విలువైన లైన్స్ ని ప్రైవేట్ కంపెనీలకు నామ మాత్రపు చార్జీలకే ధారాదత్తం చేయవలసి వస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం ఎప్పుడైనా స్టేట్ ఈ ఆర్ సి సభ్యులని తీసివేసే అధికారం వస్తుందని దీనితో రాష్ట్రాల హక్కులకు భంగం ఏర్పడుతుందన్నారు. ఈ బిల్లుతో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ సంస్థల నుంచి విద్యుత్ ని అధిక ఛార్జీలకు కొనే దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు విద్యుత్ సవరణ బిల్ ని రద్దు చేసెంతవరకు వరకు మా నిరసనలు ఆగవని ఇంకా ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సుదర్శనం డిఈ లు గంగారాం మదసూదన్ గోపి కృష్ణ ఎస్ ఏ వో శ్రీనివాస్ జే ఏ సి నాయకులు చేరాలు ఆర్ముల్ల ప్రసాద్ రాంజీ నాయక్ వరుణ్ కుమార్ జవహర్ నాయక్ సతీష్ ప్రవీణ్ ఆంజనేయులు రహీమ్ అశోక్ రెడ్డి భూమయ్య అభీద్ అజీజు పలు సంఘాల నాయకులు విద్యుత్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి

**– అయిజ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ప్రజా సంఘాల నాయకులు**




అలంపూర్ మార్చి 10 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సర్కిల్లో మంగళవారం రాత్రి 10 గంటల నుంచి 11గంటల మధ్య భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎడమ చేతి చూపుడువేలును గుర్తు తెలియని దుండగులు విరగొట్టారు. విషయం తెలిసిన స్థానిక ప్రజా సంఘాలు తక్షణమే అంబేద్కర్ విగ్రహం ఎదురుగా నిరసనలు చేపట్టారు. ఈ దారుణ సంఘటనకు దారితీసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. అంబేద్కర్ విగ్రహం సమీపంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కూడా డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల ప్రతినిధులు అయిజ పోలీస్ స్టేషన్కు చేరుకొని ఎస్సై శ్రీనివాసరావు ని కలిసి వినతిపత్రం అందజేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎగ్జాం ప్యాడ్స్,పెన్నులు,పంపిణీ



మధిర, మార్చి 10(వుదయం ప్రతినిధి): గత పది సంవత్సరాల నుంచి ఈ సంవత్సరం కూడా మధిర లో గల నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు198 మందికి 20 వేల రూపాయలు విలువగల సామగ్రి పరీక్ష అట్టలు,పెన్నులు,పెన్సిల్స్, రబ్బర్లు, స్కేల్స్ మరియు వీటితో పాటుగా ఫైవ్ స్టార్ చాక్లెట్స్ ప్రముఖ వ్యాపారవేత్త పుల్లఖండం చంద్రశేఖర్ అందజేశారు.

చంద్రశేఖర్ విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపి పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణత సాధించాలని,వారి భవిష్యత్తు చక్కగా తీర్చి దిద్దుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్. సి.డి. పి.ఓ.కృష్ణ శ్రీ పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షల కాలంలో పాటించాల్సిన ఆరోగ్య సంబంధ మెలకువలు గురించి తెలిపి వారికి అభినందనలుతెలియజేశారు.మధిర పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షులు మాధవరపు నాగేశ్వరరావు,కార్యదర్శి బాబ్ల, ఉపాధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్,ఎడవల్లి నాగభూషణం పాల్గొని పరీక్షలు వ్రాసే సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు.సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,విద్యార్థినీ,విద్యార్థులు, పాల్గొని దాత యొక్క దాతృత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేటి యువతే దేశానికి అమూల్యమైన సంపద...

**– ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మార్చి 10 (వుదయం ప్రతినిధి) యువత మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలనీ ప్రతి విద్యార్థి మూస పద్ధతిలో కాకుండా వైవిధ్యంగా ఆలోచన చేసి నూతన సాంకేతికతను నేర్చుకోవాలన్నారు అప్పుడే ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చునని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత వృత్తి విద్యారంగాల్లో ఉపాధి అవకాశాలు పొందడానికి జగిత్యాల పట్టణంలో 36 కోట్లతో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది ఐటీఐ నాక్ కేంద్రానికి 1 కిలోమీటర్ల దూరంలో ఏటీసీని ఏర్పాటు చేయడం జరిగిందని యువత ప్రపంచంతో పోటీ పడాలని ఉద్దేశంతోనే టాటా కంపెనీ తో కలిసి ఏటీసీ కేంద్రాలను రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని యువత ఇట్టి కోర్సు లను సద్వినియోగం చేసుకోవాలని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏటీసీ కేంద్రాలలో 15 రోజుల స్వల్పకాలిక కోర్సులను విద్యార్థుల కోసం అందించడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాజంగి నందయ్య వివిధ హోదాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోల్ హనుమాన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు సన్మానం...



మెట్ పల్లి మార్చి 10 (వుదయం విలేఖరి) ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా గెలుపొందిన మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులకు కోలు హనుమాన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సన్మాన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ తో పాటు కౌన్సిలర్లు బోట్ల రమేష్ నునుగొండ నరేష్ మాసుల ప్రవీణ్ బొడ్ల ఆనంద్ నాయకులు ధనికల నవీన్ వడ్ల నగేష్ అరిగేలా రాజేష్ లను శాలువాలతో సన్మానించి సంఘ సభ్యులు అభినందించారు ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలోని మున్నూరు కాపు కుటుంబాలకు ఎప్పుడైనా ఏ ఆపద వచ్చినా తాము ముందుండి సహకరిస్తామని తెలిపారు అలాగే పట్టణంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు సాంగు గంగాధర్ ఓల్లాడపు లింబాద్రి గుడ్ల రాజేందర్ ఏశమేని గణేష్ బూరుగు గంగారెడ్డి బొడ్ల రాహుల్ జెట్టి రాజు సంఘ ప్రతాప్ కోట దుర్గారాజు నోముల శివ గంగరాజు బోయిని హనుమండ్లు ఆకుల మారుతి షేర్ నర్సారెడ్డి పుప్పాల నగేష్ కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర బార్ అసోసియేషన్ పదవులకి పలువురు న్యాయవాదులు నామినేషన్లు దాఖలు.



మధిర మార్చి 10, వుదయం ప్రతినిధి, ఈ నెల 26న జరగనున్న బార్ అసోసియేషన్ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో మధిర బార్ అసోసియేషన్ లో వివిధ పదవులకు పలువురు న్యాయవాదులు నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి చింతల గోపాల్ తెలిపారు.అధ్యక్ష పదవికి ఈరోజు కావూరి రమేష్,చావలి రామరాజు నామినేషన్ దాఖలు చేశారు. ఉపాధ్యక్ష పదవికి భైరవ భట్ల వెంకటరమణ ప్రధాన కార్యదర్శి పదవికి గంధం శ్రీనివాసరావు,కోట జ్ఞానేష్,కోశాధికారి పదవకి తూములూరి సంధ్య నామినేషన్ దాఖలు చేశారు.జాయింట్ సెక్రెటరీ వన్ కి భైరవభట్ల వెంకటరమణ, జాయింట్ సెక్రెటరీ టుకీ సునీత, మహిళా ప్రతినిధిగా మాధురి తేజ నామినేషన్ దాఖలు చేశారు.